# తీరాన్ని తాకిన తుఫాను



## వడలి రాధాకృష్ణ

ఆత్రుతగా రిమోట్‌తో టీవీ ఛానల్స్ మారుస్తున్నాడు సంతూర్. ఒకటి జెమిని, రెండు దూరదర్శన్. మూడు తేజ. నాలుగు ఈటీవి. మారుతున్న ఆయా ఛానల్స్‌లో ఏవేవో ప్రోగ్రామ్స్ వస్తున్నాయి. ఆవేమీ పట్టడం లేదు సంతూర్‌కి. చేతులు చిన్నగా వణుకుతున్నాయి. కిటికీ తలుపుల్ని తోసు కొచ్చిన చలిగాలి ఒక్కసారి చెక్కిలికి తగిలే సరికి వెన్నులోకి చల్లదనం చొచ్చుకుపోయింది. చలి చక్కిలిగింతల్ని పెడుతోంది.

ఏమిటో ఈ విపరీతం అనుకున్నాడు. కొట్టుకుంటూన్న పెరటి తలుపుల్ని పట్టి గడియ గట్టిగా బిగించి వచ్చింది లావణ్య.

అమె పరిస్థితీ అదోలా ఉంది. ఈదురుగాలులు కొత్త లయతో సుస్వరాలని ఆలపిస్తున్నట్లుంది. ఉరు ములు ఉరుముతున్నాయి. ఫెళఫెళమనే శబ్దాలు వినిపిస్తున్నాయి. వాటి మధ్య మెరిసే మెరుపులు. బంగాళాఖాతంలో అల్పపీడనం. రానున్న నలభై ఎనిమిది గంటలలో ఉధృతమైన గాలులతో తుఫాను హెచ్చరిక. జెమినీ టీవీ సబ్ టైటిల్స్‌లో విపత్తు గురించి ఎలాబరేటివ్‌గా చెబుతున్నారు.

అల్పపీడనం...తుఫాను తీరాన్ని తాకుతోంది. రామాపురం రేవులో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక. లోతట్టు ప్రాంతాలను ఖాళీచేయమని జిల్లా కలెక్టరు ఆదేశం. ఈ టీవీలో హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

ఇక దూరదర్శన్ వార్తలలో విశ్లేషణ మరింతగా ఉంది. తగు జాగ్రత్తలను తీసుకోమని చెప్తున్నారు.

ఇవేమీ పెద్దగా పట్టడం లేదు సంతూర్‌కి.

యాంత్రికంగా రిమోట్‌ను ఆపరేట్ చేస్తున్నాడు. ఫోన్ రింగ్ అయింది.

"చెప్పు డాడీ!"

...............

"లేదు. బయట తిరగడం లేదు. అయినా సైక్లోన్ అని ముందుగానే మా ఆఫీసుకు హాలిడే డిక్లేర్ చేశారు. ఉదయం వెళ్ళి వెంటనే వచ్చేశా."

.....................

"ఇప్పుడుమట్టుకు టెరిఫిక్ విండ్. ఇంకా కరెంటు పోలేదు. ఎపి ట్రాన్స్‌కో కేబుల్స్ దృఢమైన వనుకుంటా"

...............

"వర్షం పెద్ద ఎక్కువగా లేదుగానీ చలి ఈదురుగాలి ఒకదానిని ఒకటి మించిపోతున్నాయి."

.................

"చూస్తాను. పరిస్థితి ఇలానే కంటిన్యూ అయితే రేపు మట్టుకు ఆఫీసుకు ఏం పోతాం. అసలు ట్రాన్స్‌పోర్ట్ ప్రాబ్లెం లేకుండా ఉండాలి కదా! అమ్మను అడిగానని చెప్పండి" తండ్రితో మాట్లాడి ఫోన్ పెట్టేశాడు సంతూర్.

"గాలి ఇందాకటికన్నా ఎక్కువయినట్లుంది. కంట్రోల్ కావడం లేదు." కర్టెన్స్ సరిచేస్తూ తనలో తాను అనుకొంది లావణ్య. తలుపులు గట్టిగా బిడాయించి ఇంట్లో కూర్చున్నారు. అయినా ఆవరించిన చలిముట్టకు ఇద్దర్నీ ఆవహించి ఎముకల్ని కొరికేస్తోంది.

కప్పుకోమన్నట్లు రగ్గు తీసుకొచ్చి మంచం మీద పెట్టి వెళ్ళిపోయింది లావణ్య.

పూర్తిగా కప్పేశాడు. కాళ్ళు చేతులు కొంకర్లు పోతున్నాయి. షర్టర్లు రగ్గులతో ఎంత తమాయించుకుందామనుకున్నా చలి పులిలా మారి పంజాను విసురుతూనే ఉంది.

ఈదురుగాలికి బయట చెట్ల కొమ్మలు ఊగిసలాడుతూంటే, ఎండిన ఆకులు ఎగిరిపోతున్నాయి. పసిరి దళాలు మట్టుకు శక్తిని కూడదీసుకొని కొంత వరకు ప్రతిఘటిస్తున్నాయి.

డాబామీద ఒక్కసారి వర్షపుజల్లు. దానిని అధిగమించిన గాలి తాకిడి. ఆయా శబ్దాలు లోపల ఉన్నవారికి వింతగా వినిపిస్తున్నాయి.

ఎందుకో ఆ స్థితి చాలా ఆహ్లాదంగా ఉంది సంతూర్‌కి. తట్టుకోలేని శరీరం దేనికోసమో ఆతృతపడుతోంది. నెమ్మదిగా పెళ్ళాం వైపు చూశాడు. ఆమె స్థితీ అలాగే ఉంది. తలకు వేసుకున్న ఉలెన్ మఫ్లర్ ఉడికిస్తోంది. ఫ్రీ సైజు నైటీలో ఉందేమో చొచ్చుకుపోతున్న చల్లగాలి అన్ని అందాల్ని తమకంతో తడిమి పలకరిస్తోంది.

ఏ భావనా లేదు సంతూర్‌లో.... అసలు సంతోర్ మొదటిసారి లావణ్యను చూసినప్పుడే ఆమె అందానికి బందీ అయ్యాడు. విరబూసిన ట్లుండే లావణ్య చిన్నగా నడిచి వస్తూంటే ఒళ్ళు ఝల్లుమనేది. ముదతలుపడ్డ ఆమె ఉదరభాగం అందాల కాంతుల్ని మరింతగా విస్తరింపజేస్తూం దేవి. ఆ సొగసుల వెలుగుల తమకంతో అతని కుఱ్ఱ గుండె తీయగా మూల్గేది.

చకచకా కొట్టుకొనే ఆ రెప్పలు. ఆ రెప్పల మాటు నయనాలు. ఓ అపురూప పాలరాతి బొమ్మను చూసిన అనుభూతి సంతూర్‌లో సిగ్గుల్ని సింగారించుకున్న చిన్నదాని పాల మనసుతో క్షీరాభిషేకం చేయబడ్డాడు సంతూర్.

"ఎలా ఉందిరా అమ్మాయి?" పెళ్ళి చూపుల్లో అమ్మ అనాడు అనునయంగా అడిగింది.

సంతూర్ మనసులో మౌనం. కళ్ళల్లో తమకం కనిపించసాగాయి.

కొడుకు కంటి భాషను కనిపెట్టగలిగిన ఆవిడ లావణ్యను చేసుకొనేందుకు ఇష్టపడుతున్నాడని మురిసిపోయింది. కారణం గతంలో ఎన్ని సంబంధాలు వెదికినా, ఎంతమంది అమ్మాయిల్ని చూసినా తనకు సరైన ఉద్యోగం లేదు అన్న వంకతో కాదు పొమ్మనేవాడు.

ఇప్పుడు పర్మినెంట్ ఉద్యోగం ఉంది. వయసు వచ్చింది. దేనికీ లోటు లేదు.

సంతూర్ చిరునవ్వు సమాధానంతో అక్కడ అందరిలోనూ పండగ వాతావరణం నెలకొంది. మంచి అల్లుడు దొరికినందుకు పొంగిపోయారు లావణ్య తల్లిదండ్రులు.

"అందరూ మనల్ని ఒకటి చేయాలని ఆరాటపడుతున్నారు. కానీ నీ అభిప్రాయం చెప్పనేలేదు" ఆరు బైట తోటలో విచ్చుకున్న నందివర్ధనం లాంటి అందాలు తానైన అతివను అడిగాడు సంతూర్.

కుర్చీలో పొందికగా కూర్చున్న లావణ్య తలెత్తి చూసింది. ఓ చిన్న మౌనం. ఆతృత ఆందోళన ఆమెలో. కళ్ళు కళ్ళు కలిశాయి. చిన్నగా వణుకుతున్న ఆమె పెదాలు ఎంతో అందాన్నిస్తున్నాయి. అతని గుండె లోతుల్ని తాకి వణికించసాగాయి.


కమ్మగా ఉంది సంతూర్‌కి. మాటల కోసం తడబడుతున్న లావణ్య మరింత లావణ్యభరితంగా ఉంది. ***(మిగతా వచ్చే సంచికలో చూడండి)***

## పుష్పవిలాసం



అది ఒక అందాల పుష్పవనం
సందర్శకులకు నయనానందకరం
ముద్దమందారాల పుష్పగుచ్ఛాలు
ముద్దుగుమ్మల మురిపించే మధురిమలు
పచ్చని చామంతుల కాంతి కిరణాలు
పల్లెపడుచులకు ఆనంద తరంగాలు
సంపెంగ సువాసనల గుబాళింపులు
ప్రేయసీ ప్రియుల వలపు బాటలు
సన్నజాజుల మొగ్గల సింగారాలు
అతివల కురుల అందచందాలు
తెల్లని నందివర్ధన పూవులు
చల్లని కనులకు ఆనంద వీచికలు
సరససల్లాపాల కన్నెపిల్లలకు
మల్లెపూల పరిమళాల పులకింతలు
ఎర్రని గులాబీల అందచందాలు
పడతుల పరువాలకు ప్రతిరూపాలు
కొలనులో వికసించిన కమలాలు
నిండుగా విరబూసిన తామరలు
కవుల మనసులోని మధుర భావాలకు
ప్రకృతి ప్రసాదించిన సుందర దృశ్యాలు

**- తంగెళ్ళ పాండురంగశర్మ**



# తీరాన్ని తాకిన తుఫాను




వడలి రాధాకృష్ణ

(గత సంచిక తరువాయి)

**"పోస్టుగ్రాడ్యుయేషన్ ఫైనల్‌కి వచ్చారు. మీకంటూ ఒక కమిట్‌మెంట్ ఉండాలనుకుంటూ కావాల్సినంత టైము తీసుకొని మీ అభిప్రాయం చెప్పండి"**

**"చెప్పేదేముంది. మిమ్మల్ని చూడగానే హృదయం కమిట్ అయిపోయింది. ఒదులుకో కూడదని మనసు ఒత్తిడి చేస్తోంది" సిగ్గులొలుకుతూ పలుకు తూన్న ఆమె పెదాలు చిగురుటాకుల్లా మెరుస్తున్నాయి.**

"రియల్లీ?"

"కానీ..."

"చదువు సంధ్యలు అయ్యేవరకు నేను నేను మాత్రంగానే ఉండాలనుకుంటున్నాను."

...............

"యస్! వివాహం. సంసారం. వయసు. ముచ్చట ఇవన్నీ నా ఆశయాలకు ప్రతిబంధకాలు కావచ్చు. ఒకసారి ఆ సముద్రంలోకి దూకిన తరువాత ఒడ్డుకు చేరడం కష్టం కావచ్చు. నన్ను నేను.. నా ఇష్టాలను, ఉద్దేశాలను మరచిపోవచ్చు. అందుకే కొన్నాళ్ళు ఆ జీవితానికి దూరంగా ఉండాలని... అలాగని మిమ్మల్ని 'నో' అనడం ఇష్టం లేదు"

"మనిద్దరిదీ ఒకే పడవ ప్రయాణం..

ప్రొఫెషనల్ సెటిల్‌మెంట్ అయ్యేవరకూ అమ్మా నాన్నలు ఎంత పోరినా మీలాగే ఆలోచించా.

నౌ ఐయామ్ ఎక్స్పెక్టింగ్ ఫర్ యువర్ ఆప్రోచ్ ఆల్సో. ముందు మీ పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి కావాలి. మనవాళ్ళ కోసం పెళ్ళి చేసుకున్నా మీరు యస్ అనేవరకు నేను నేనే."

"ఆ నిగ్రహణ, మనోశక్తి మీలో ఉన్నాయను కోవచ్చా?"

"కలిసి ఉండవలసినవాళ్ళం కలబాటులోని ఎడబాటు అదో స్వీటెస్ట్ ఫేజ్"

మొత్తానికి సంతూర్ లావణ్యల పెళ్ళి జరిగిపోయింది. దానితోబాటు ఎన్నో రాత్రులు గడిచిపోయాయి. వాళ్ళు ఒకేచోట నివసిస్తున్నా ఏ రాత్రికీ మమేకం చేసే శక్తి లేక ఓటమితో వెనుదిరగవలసి వచ్చేది.

సినిమాలు, షికార్లు, చెట్టాపట్టాలు, చక్కిలిగింతలు.. చిన్ని ముద్దులు, బుల్లి కౌగిలింతలు.. వైవాహిక జీవితంలోని అంశాలను ఎన్ని ఆస్వాదిస్తున్నా కమిట్‌మెంట్ పట్ల ఉన్న విశ్వాసం వారిని ఇన్నాళ్లూ కలబాటులోనెడబాటు చందంగానే ఉంచింది.

టీవీలో ఆల్‌మోస్ట్ అన్ని ఛానల్స్ లోను ప్రోగ్రామ్స్ సస్పెండ్ చేసేశారు. కలెక్టర్‌గారి తుఫాను హెచ్చరికలు ఎనౌన్స్ చేస్తున్నారు.

వేడి వేడి టీ గ్లాసు అందించింది లావణ్య. చప్పరిస్తున్నాడు సంతూర్. ఎదురుగా మరో

గ్లాసుతో ఆమె. ఎత్తులో ఉన్న అందీ అందని ఫలాల గుత్తుల్లా ఊరిస్తోంది.

ఒక్కసారి పలక మారింది సంతూర్‌కి. చేతిలోని టీ ఒంటిమీద పడి చురుక్కుమంది.

అబ్బా అన్నాడు మత్తుగా.

"ఏమైంది?" మరింత చురుకుగా ముందుకు వాలింది లావణ్య.

"ఎవరో మిమ్మల్ని తల్చుకుంటున్నారు" ప్రక్క నున్న టవల్‌తో తుడుస్తూ అంది.

"ఇంకెవరూ కళ్ళెదుట ఓపలేని అందాలు వీడెవడండి బాబూ! అంటూ తిట్టుకుంటున్నాయి."

ఫక్కున నవ్వింది. తగిలీ తగలని అందాలు హాయిని గొలుపుతున్నాయి సంతూర్‌కి.

అసలే తెల్లని స్వచ్ఛమైన నైటీ..

బట్టల మాటు బోణీలేని బరువులు..

తలలో మల్లెపూలు. ఏ పెర్ఫ్యూమ్స్ జోలికి పోని ఆమె ఇంటి సొగసులతో మల్లెలు మమేకమై సువాసనల్ని వెదజల్లుతున్నాయి.

అసలే చలి వీరవిహంగం జేసి బీభత్సాన్ని సృష్టి స్తోంది. ఆ క్షణంలో ఆ వెచ్చదనం ఇద్దరికీ కావా లనిపిస్తోంది. మనసుల ప్రమేయం లేకుండానే శరీ రాలు దగ్గరవుతున్నాయి. గువ్వలా ఒదిగిపోయింది. పెదాలు వణుకుతున్నాయి. చలికి చక్కర్లు కొడుతూన్న నాలుగు పెదిమలు ఒకరికొకరు సర్ది చెప్పుకుంటున్నాయి. రగ్గులు, షర్టర్లు వలపు కుంపటి వేడిమికి ఓడి వెనుదిరుగుతున్నాయి.

పూర్తిగా అల్లుకుపోయింది లావణ్య. ఎక్క డెక్కడో చేతుల వెతుకులాట.. ఆమెలో సిగ్గుల మొగ్గలు విచ్చుకొని మందారాలు పూయిస్తున్నాయి. పిరుదుల మీదకు చేతులు పడ్డాయి. పిచ్చిగా మూలి గింది. సంతూర్ ముఖాన్ని రెండు చేతులలోకి తీసుకొని ముద్దులతో ముంచెత్తింది. ఆ నఘాటికి అతనిని అంటిపెట్టుకున్న వస్త్రాలు దేవతా వస్త్రాలు అయిపోగా మొదటి సవాలు విసిరింది లావణ్య.

ఎలక్షన్‌లో ప్రత్యర్థుల్లా ఎదురుదాడి ప్రారంభిం చాడు. నైటీ తప్పుకుపోతున్నా మాట్లాడలేని తమ కం ఆమెలో. భార్య అందాల్ని టీవీ వెలుతురులో చూసుకున్నాడు సంతూర్. అందమైన సిగ్గును చేతుల వెనక దాచుకుంది.

"ఇవిమట్టుకు ఇంకెందుకు" చెవిలో గొణి గాడు. మరింతగా బిగుసుకున్న ఆమె చేతులే సమా ధానమయ్యాయి అతని సున్నితమైన ముచ్చట్ల మధ్య అడ్డులన్నీ తొలగిపోయాయి.

"మధురమైన నేరం" చేసిన నేరస్థుల్లాగ ఒకరి కౌగిలికి మరొకరు బందీ అయిపోయారు.

ఫ్రిక్షను, ఘర్షణ, రాపిడి...

ఎన్నాళ్ళనుంచో నిర్లిప్తమైయున్న ఉద్రేకం కట్టలు తెంచుకుంటోంది నగ్నమైన శరీరాలు..

వయసుకు ముచ్చట తెచ్చిన తనువులు, వలపుకు వసపోసి, వసపిట్టతో రాగాలు పలికించే సరస క్షణాలు.. ఒకటికి మరొటి పోటీపడుతు న్నాయి. కొత్తదైన అనుభవం ఇద్దరికీ బాగుంది.

నిమిషాలు సెకన్లలా పరుగులు తీస్తున్నాయి. కాలం తెలియని ఉద్రేకం తమకాలతో రెండును చెరిపేసి ఒకటి అంటోంది. ఒకరిపై మరొకరి పోటీ.. ఇద్దరూ విజేతలవుతున్నారు. బయట తుఫాను చల్లదనం వారి వెచ్చదనానికి దాసోహ మవుతోంది. అల్లుకున్న శరీరాలలోని వేడిమి ఇద్దరికీ హాయిని కలుగజేస్తోంది.

గడియారం పన్నెండు గంటలు కొట్టి అర్ధ రాత్రిని సూచిస్తోంది. సంతూర్ ఆమె ముఖంలోకి చూశాడు. అంతవరకూ వారిలో బయట చల్ల దనాన్ని తమకు తాముగా అధిగమించాలన్న ధ్యాస..

ఇప్పుడు ఓ కొత్త అనుభవం కోసం ఆరాటం.. కళ్ళల్లో ఏదో కావాలన్న కాంక్ష. అందుకు అడ్డుగోడలా కమిట్‌మెంట్స్.

అతని వైపు ఆశగా చూసింది లావణ్య.

కమిట్‌మెంట్ అని ఏనాడో ఏదో అంటే దానినే పట్టుకు వ్రేలాడాలా! అన్న భావన ద్యోతకమవు తోంది.

పెళ్ళినాటి నుండి ఇంతవరకు ఏమీ అనుకోని మనసులు, మమేకంతో మరేదో కావాలని పోరు పెడుతున్నాయి.

లావణ్య ప్రక్కకు తల తిప్పింది.

సెల్ఫ్‌లోని తన పోస్టు గ్రాడ్యుయేషన్ బుక్స్ ఇక పరీక్షలు ముగిశాయి. కమిట్‌మెంట్స్‌కి కాలం చెల్లి నట్లేగా అంటున్నట్లుంది.

బయట ఫెళఫెళమన్న శబ్దాలతో పెద్దపెద్ద ఉరుములు మెరుపులతో మమేకమవుతున్నాయి.

అవి తమ హద్దుల చెరిపివేతకు 'సై' అంటూ మెరిసిన కాంతి రేఖలా అనిపించింది లావణ్యకు.

అడ్డంగా తలూపింది భర్త ఊహలకు ఊపిరి లూదుతూ.

'ఆ' దిశగా అల్లుకుపోతూ.. మరోసారి టీవీ వైపు చూశాడు సంతూర్.

"వాయుగుండం ఉధృతమవుతోంది. ఇప్పుడి ప్పుడే తుఫాను తీరాన్ని తాకబోతోంది" అని ఎనౌన్స్‌మెంట్ చేయడం కనిపిస్తోంది. ❋

---

## పుస్తకాలు

### బంగారు రోజులు

రచన : కవన శర్మ

పుటలు : 90

వెల : రూ. 40/-

ప్రతులకు : వాహినీ బుక్ ట్రస్ట్, 1.9.286/3, విద్యానగర్, హైదరాబాద్ - 500 044.



జీవితంలో ఆనందదాయకమైన దశ విద్యార్థి దశ. ఆ దశలో ఆ ఆటలు, పాటలు, తిరు గుళ్ళు, ఆవేశాలు, కోపతాపాలు, సర్దుబాటులు.. ఓహ్! అదో ఆనంద లోకం. కల్లాకపటమెరుగని జీవితం.

ఆ దశ నుండి సంసారిక జీవితంలో అడు గిడి వాటిమధ్య నలుగుతున్న సామాన్య జీవికి ఇప్పుడు ఈ పుస్తకం చదువుతుంటే మరలా ఆ లోకంలోకి వెళ్ళినట్లు ఆనందం కలుగుతుంది.

రచయిత మాటల్లో చెప్పాలంటే బాధ్యతలు, బరువులు లేని బంగారు రోజులు చదువుకున్న రోజులు. కాబట్టి ఈ "బంగారు రోజులు" నవ లను చదివి మనం బంగారు కలలు కందామా!

**- గుడిమెట్ల చెన్నయ్య**

